Telangana Today -(2)- 10/08/2025

# Over 900 students attend NIN's event

CITY BUREAU
Hyderabad

Over 900 students from 22 schools across Hyderabad turned up to participate in an Open Day event organised by the National Institute of Nutrition (NIN).

The Open Day event, which is a part of the Science & Health Innovation for the Nextgen Explorers (SHINE) initiative of the Indian Council of Medical Research (ICMR), was aimed at fostering a spirit of scientific inquiry and awareness about health and innovation among school children. Students had a unique opportunity to visit the NIN campus, interact directly with scientists & technical staff, and explore various exhibits showcasing research in nutrition and public health. Dr Bharati Kulkarni, Director, ICMR-NIN, said, "This initiative encourages the next generation to think innovatively and contribute to the nation's scientific advancement."

Sakshi- 08/08/2025 - page no -09

# ఆలోచింపజేసిన 'షైన్' ఓపెన్ డే



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న భారతీ కులకర్ణి



సైంటిస్టులతో మాట్లాడుతున్న విద్యార్థులు

లాలాపేట: తార్నాకలోని ఐసీఎంఆర్–జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్)లో గురువారం సైన్స్, హెల్త్ ఇన్నోవేషన్ ఫర్ నెక్స్ట్‌జెన్ ఎక్స్‌ప్లోరర్స్(షైన్) ఓపెన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల పిల్లల్లో ఆరోగ్యం పరిశోధన కార్యకలాపాలు, ఆవిష్కరణల గురించి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో భవిష్యత్ ఆరోగ్య శాస్త్రవేత్తలుగా తయారు కావాలనే ఉద్దేశంతో నిర్వహించిన షైన్ కార్యక్రమానికి నగరంలోని 22 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన దాదాపు 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రోజంతా ఎన్ఐఎన్‌లో జరుగుతున్న పరిశోధనలు స్వయంగా తిలకించడంతో పాటు అక్కడి శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడుతూ గడిపారు. ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ భారతీ కులకర్ణి మాట్లాడుతూ.. ఆరోగ్య శాస్త్రంపై ఆసక్తి పెంచుకుని భవిష్యత్‌లో హెల్త్ సైంటిస్టులుగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టులు డా. సుబ్బారావు, డా. మహేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

Eenadu -6- 08/08/2025

# సైన్స్ నేర్చుకుంటారా.. శాస్త్రవేత్త అవుతారా..

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: వందలాది మంది విద్యార్థులు ఒక్కచోట చేరారు.. విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన ప్రయోగాలు.. సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. కల్తీ ఆహార పదార్థాలను కనిపెట్టే విధానాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. నగరంలోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఎన్ఐఎన్‌లో విద్యార్థులకు సైన్స్, హెల్త్ ఇన్నోవేషన్ ఫర్ నెక్స్ట్ జెన్ ఎక్స్‌ప్లోరర్స్ (ఎస్‌హెచ్ఐఎన్ఈ), ఒక రోజు శాస్త్రవేత్తలు అవుతారా? అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని 22 పాఠశాలల నుంచి సుమారు 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ఐఎన్) డైరెక్టర్ కె.భారతి మాట్లాడుతూ.. విద్యార్థులకు విజ్ఞానశాస్త్రంపై అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్య స్పృహ కలిగిన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు.